ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 23.02.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది.

2. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ వ్యాల్యు క్రియేషన్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.

3. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతర ఘటనపై మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర బీసీ కమిషన్ అధికారులను ఆదేశించింది.

4. కామారెడ్డిలో డిగ్రీ కళాశాల భూముల విషయంలో నిజా నిజాలు నిగ్గుతేల్చాలని శాసనసభ్యుడు వెంకట రమణారెడ్డి కలెక్టర్ ను కోరారు.

---------------------------------

**కేబినెట్**

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కొనసాగుతోంది. శాసనసభ బడ్జెట్ సమావేశాలు, రైతు భరోసా నిధుల విడుదల, ధాన్యం సేకరణ తదితర అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే తాగునీటి సరఫరా ప్రణాళిక, యంగ్ ఇండియా స్కూళ్లకు భూముల కేటాయింపు, ఉద్యోగాల భర్తీ వంటి కీలక అంశాలపై కేబినెట్ నిర్ణయాలు తీసుకోనే అవకాశం ఉంది. 5 సాగునీటి ప్రాజెక్టుల సవరించిన అంచనాలు, ఉద్యోగుల ఆరోగ్య పథకంపై కూడా చర్చ జరగవచ్చు.

**MSV**

---------------------------

**SRIDHAR BABU**

హైదరాబాద్ నగరాన్ని బ్యాంకింగ్, లైఫ్ సైనె , ఎరో స్పేస్, ఫిన్ టెక్ తదితర రంగాలకు గ్లోబల్ వ్యాల్యు క్రియేషన్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ నానాక్ రామ్ గూడాలో హార్ట్ ఫోర్డ్ ఇండియా టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ.... పరిశ్రమల అవసరాలకు ధీటుగా యువతను సిద్ధం చేసేందుకు రాష్ట్రంలో బౌగోళిక ఆవిష్కరణ వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. 200 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ స్థాయి బీమా దిగ్గజం ది హార్ట్ ఫోర్డ్ హైదరాబాద్ లో 1200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనుకోవడం నగర డిజిటల్ ఇంజినీరింగ్ టాలెంట్ నాయకత్వ స్థాయికి నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు.

**DESK**

--------------------------

**JATHARA**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో ఈ నెల 19న బీసీ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశించనివ్వలేదని, రెండేళ్ల శిశువు మరణించిందని పత్రికల్లో వచ్చిన వార్తల పట్ల తెలంగాణ బీసీ కమిషన్ తీవ్రంగా పరిగణించింది. దీనిపై మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను దేవదాయ శాఖ కమిషనర్ ను బీసీ కమిషన్ ఆదేశించింది.

**DESK**

---------------------------

**STAMPEDE**

ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ కు చెందిన పలువురు ఇతర నాయకులు డీజీపీ శివధర్ రెడ్డిని కలుసుకుని ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.

**DESK**

-------------------------------

**ఎస్సీ , ఎస్టీ  కమిషన్**

ఎస్సీ , ఎస్టీ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ , ఎస్టీ  కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మహబూబాబాద్ లో నూతన రహదారిని ప్రారంభించి, కాలనీ వాసుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ...

**బైట్ : బక్కి వెంకటయ్య.... చైర్మన్**

**పీటీసీ - మహబూబాబాద్**

-----------------------------

**కామారెడ్డి**

రాజకీయ లబ్ధి కోసమే కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని కామారెడ్డి శాసనసభ్యుడు కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో ఈరోజు ఆయన కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, రెవెన్యూ అధికారులను కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూముల విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... డిగ్రీ కళాశాల ఆస్తుల విషయంలో తాను, తన తండ్రి ఏ తప్పూ చేయలేదని అన్నారు. కళాశాల ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా భూ సేకరణ చేయడం వల్లే కామారెడ్డిలో అన్ని రకాల ప్రభుత్వ భవనాలు, కళాశాలలు వచ్చాయని అన్నారు.

**బైట్ – ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి**

**పీటీసీ - కామారెడ్డి**

----------------------------------

**BHADRADRI**

కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి,  షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈరోజు శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పంపిణీ చేశారు. లక్ష్మీదేవి పల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 168 మంది లబ్దిదారులకు సుమారు కోటి 68 లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్బంగా కూనంనేని

మాట్లాడుతూ.. గడిచిన రెండేళ్లలో 4 వేల మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు తెలిపారు.

**S/B – MLA KUNAMNENI**

**PTC – BKGM**

**------------------------**

**పదో తరగతి పరీక్షల నిర్వహణ**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నియమించిన వివిధ శాఖల అధికారులకు ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**PTC-BKGM**

**---------------------------**

**SANGAREDDY**

సంగారెడ్డి జిల్లాలో 123 కేంద్రాల్లో 24 వేల 657 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పరీక్షలు సజావుగా జరిపేలా కృషి చేయాలని కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సమయానికి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కోరారు.

**PTC – SRD**

**------------------------**

**KAMAREDDY**

జిల్లాలో పత్తి సాగు చేసిన రైతుల సౌకర్యార్థం, CCI ద్వారా నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు ప్రక్రియకు గడువు పొడిగించినట్టు కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. రైతులు తమ పత్తిని ఈ నెల 27వ తేదీ వరకు సమీప కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని సూచించారు. ఈ గడువు తర్వాత పత్తి కొనుగోళ్లకు మరే విధమైన పొడిగింపు ఉండదని, రైతులు ఈ

అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ పత్తిని నిర్ణీత గడువులోపు విక్రయించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

**PCT – KMRD**

**----------------------------**

**డీఎఫ్ఏ**

ఫుట్ బాల్ క్రీడా రంగాన్ని పటిష్ట పరిచే లక్ష్యంతో ర్యాన్ గ్రూప్ సంస్థలు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. మూడు సంవత్సరాల పాటు అమలు జరిగే ఈ ఒప్పందం కింద హైదరాబాద్ లోని ఫిఫా టాలెంట్ అకాడమీకి సమగ్ర విద్యాత్మక సహకారం అందిస్తుంది. భువనేశ్వర్ లోని ఫిఫా టాలెంట్ అకాడమీతో ఈ ఏడాది ప్రారంభంలో కుదుర్చుకున్న భాగస్వామ్య ఒప్పందం ప్రస్తుతం తెలంగాణకు విస్తరిస్తున్నది. ఫుట్ బాల్ క్రీడకు సంబంధించిన శిక్షకులను తయారు చేయడం, పాఠ్యాంశాల్లో క్రీడాంశాలు చేర్చడం వంటి వాటిలో ర్యాన్ గ్రూప్ సహకారం ఉంటుంది.

**PN**

**----------------------------**

**జనగామ జిల్లా**

పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అభివృద్ధిలో అంతరం తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గ్రామీణ సమృద్ధి, స్థితిస్థాపకత కార్యక్రమం చేపట్టిందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈరోజు ఢిల్లీ నుండి ఆసియా అభివృద్ధి బ్యాంకు, బోస్టన్ కన్సల్టేన్సీ ప్రతినిధులు జిల్లాలో ఉన్న స్థితి గతులను అధ్యయనం చేసేందుకు జనగామలో పర్యటిస్తున్నారు. ఐదు రోజులపాటు ఈ బృందం జిల్లాలో పర్యటించి నివేదిక తయారు చేస్తారని కలెక్టర్ తెలిపారు. మొదటి దశలో 5 జిల్లాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేయగా... దక్షిణ భారత దేశం నుండి జనగాం జిల్లా మాత్రమే ఎంపికైంది.

**పీటీసీ – జనగామ**

**--------------------------------**

**బాల్య వివాహాల నిర్మూలన**

బాల్య వివాహం బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వాటి నివారణకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలు కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పేర్కొన్నారు. ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, స్కోప్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహించిన "బాల్య వివాహ ముక్త భారత్" ప్రచార రథాన్ని కలెక్టర్ ప్రారంభించారు.

**పీటీసీ – జనగామ**

---------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 23rd FEB, 2026**
**MSV:HR (Released at 16:13)**
**PAGE NO: 01**

**NIRMALA:** There is no need to panic on gold, silver imports in the country, stated Union Finance Minister Nirmala Seetaramana. Reserve Bank of India monitoring the situation on the priority basis, she asserted. She attributed Central banks bulk purchases were main the reasons for Gold price hike, thus, not worried on the gold imports. She clarified that fiscal deficit under the manageable limits. She along with RBI Governor Sanjay Malhotra addressed the media today in Mumbai. Finance minister advised the banks to focus on core business, cautioned the insurance mis-sales. Nirmala Seetaraman asserted that India was progressing on the development path, asked all should be part of it. The Finance Minister requested Industrlists to increase their investment in the country. During the press meeting, tariff issue also brought up. Recently, The US Supreme Court struck down on President Trump Tariff order. Trump announced to impose 15 % tariffs on number of countries. Media questioned how this change will affect India. Seetaraman said that Commerce and Industry ministry is studying it & It would be too early to comment on it. NSD 15(BYTE)

**TENSION:** The political tension in Kamareddy has intensified as leaders from the Congress and BJP trade allegations over the alleged encroachment of local government degree college lands. BJP MLA Venkatramana Reddy announced his intention to submit a representation

to the District Collector regarding the issue, prompting Congress leaders to declare a similar move. In response to the escalating situation, authorities deployed a heavy police force at the MLA’s residence to maintain order. Addressing the controversy, MLA Venkatramana Reddy challenged his political rivals, specifically Congress leader Shabbir Ali, stating that he would resign and quit politics if it is proven that he occupied even a single yard of college land. He asserted that he remains unfazed by the cases filed against him and questioned the police's neutrality. The MLA further mentioned that he has sought comprehensive land details through the Right to Information Act and promised to expose those involved once the facts are revealed. PTC/KMR 14

-

-

-



**STAMPEDE:** The BRS has demanded to take strict actions the perpetuates of Nagarkurnool kumara mallana jatara stampede incident, where a 2 months old infantdeath was reported. Today, former minister srinivas goud, other leaders of BRS met DGP Shivadar Reddy and summited representation. They requested the DGP for a comprehensive investigation to bring out the truth. They also demanded to provide immediate justice and support to the bereaved family. DESK 6

**EMBASSY:** In light of escalating tensions in Iran and potential for military action, the Indian Embassy has issued an urgent advisory instructing all Indian citizens to leave the country immediately. Citing a shift in local situation and ongoing protests, embassy urged students, tourists, pilgrims, and businesspeople to utilize available commercial flights and other transport routes to depart. The advisory further advised Indian nationals and persons of Indian origin to remain highly vigilant and strictly avoid areas where demonstrations are occurring. Citizens are encouraged to stay in constant contact with Indian Embassy and monitor local news for real-time updates. Additionally, all Indians have been told to keep their essential travel and immigration documents, such as passports and ID cards, ready at all times. Those who have not yet registered with embassy

are urged to do so immediately to ensure they can receive necessary assistance. NSD 13

**SRIDHAR BABU:** Telangana IT and Industries Minister Duddilla Sridhar Babu emphasized government's commitment to transforming Hyderabad into a "Global Value Creation Hub" across diverse sectors, including banking, life sciences, aerospace, and fintech. Speaking at inauguration of The Hartford India Technology Center in Nanakramguda, he highlighted that the state is focused on developing a global innovation ecosystem and preparing the local youth as a "ready-to-work force" tailored to industry needs. The Minister noted that the decision by The Hartford, a global insurance giant with a 200-year history, to establish its 1,200-employee capacity center in Hyderabad serves as a testament to the city's leadership in digital engineering and talent. He further stated that this new facility will significantly enhance Hyderabad's brand image by integrating artificial intelligence and risk intelligence into the modern insurance sector, solidifying the city's position as a premier destination for international expansion. DESK 13



**AMIT SHAH:** Union Cooperation Minister Amit Shah interacted with drivers (Saarthis) of Bharat Taxi in New Delhi. In a video released today, Shah said that Bharat Taxi Cooperative is to empower drivers by providing them the ownership of their work. He mentioned that the initiative focuses to curb the problems related to private taxi service companies and provide the profit to drivers and not the cooperative. The Minister further said that the initiative is becoming a platform for the welfare of drivers and safety of passengers. Shah said that there will be nothing hidden in the Bharat Taxi and every information will be given by notification to the Sarathis. He noted that the cooperative taxi service Bharat taxi will become the most transparent cab services in the world. Highlighting the unique Sarathi Didi initiative of Bharat Taxi, the Minister said that through this feature women passengers can choose women drivers for their rides. Shah also noted that the Sarathis of Bharat Taxi will get insurance benefits and easy loan facilities. NSD13

**BHADRADRI:** In Bhadradri Kothagudem district, local MLA Kunamneni Sambasiva Rao distributed Kalyana Lakshmi, Shaadi Mubarak, and Chief

Minister's Relief Fund (CMRF) checks during an event held at his camp office today. A total of 168 beneficiaries from Lakshmidevipalli, Chunchupalli, and Sujatanagar mandals received checks worth approximately 1.68 crore rupees. During the distribution, the MLA highlighted the extensive reach of these welfare schemes, noting that around 4,000 individuals have benefited from the Kalyana Lakshmi, Shaadi Mubarak, and CMRF programs over the past two years. He emphasized the government's commitment to supporting citizens through these financial initiatives. The event concluded with the MLA interacting with the recipients and ensuring that the welfare benefits reached those in need across the designated mandal. (BYTE) PTC/BKGM 12

**KAMAREDDY:** Kamareddy District Collector Ashish Sangwan announced that the deadline for cotton procurement through the Cotton Corporation of India (CCI) has been extended for the benefit of local farmers. He urged farmers to sell their produce at the nearest procurement centers by February 27. The Collector clarified that there will be no further extensions beyond this date and encouraged growers to utilize this final opportunity to secure a fair price. This move aims to ensure that all cotton farmers in the district can complete their transactions smoothly before the centers officially close for the season. PTC/KMR 8



**RGIA:** The Rajiv Gandhi International Airport (RGIA) has emerged as a formidable economic engine for Telangana and the nation, significantly driving growth, trade, and investment. According to the 2024–25 Economic Impact Study by NCAER, for which RGIA has released a detailed white paper, the airport contributes approximately 68,000 crore rupees in Gross Value Added (GVA), accounting for nearly 4.6% of Telangana's economy. Beyond its financial contribution, RGIA supports an estimated 3.5 lakh jobs through direct, indirect, and induced effects. The white paper highlights that the impact further expands when integrated with the developing GMR Aerocity, bringing the total ecosystem's contribution to75,000 crore rupees in GVA and supporting roughly 4.1 lakh jobs. This rapid evolution from a greenfield PPP project to a vital regional hub underscores RGIA's central role in India's aviation-led development. By fostering enhanced connectivity and providing a robust infrastructure for commerce, the airport continues

to play a pivotal part in positioning Hyderabad as a major global investment destination. MSV 15

**SANGAREDDY:** Sangareddy District Collector P. Pravinya has directed all government departments to work in coordination to ensure the smooth conduct of the upcoming Class 10 annual examinations. During a review meeting, the Collector announced that 123 examination centers have been established across the district for 24,657 appearing students. She instructed RTC officials to operate buses in alignment with exam timings and mandated strict security for the transport of question papers and answer sheets. Additionally, a total ban on mobile phones within centers was emphasized. The meeting included key officials from education, police, health, and electricity departments to finalize logistical arrangements. PTC/SR 9

**JATARA:**The Telangana BC Commission has taken serious note of the tragic death of a two-month-old infant and the alleged denial of temple entry to BC community members during the Kummera Mallanna Jatra, as reported in newspapers on February 19, 2026. In response, the Commission officially addressed the Nagar Kurnool District Collector and the Commissioner of the Endowments Department. The Commission issued strict directives to these officials, demanding a comprehensive report regarding the incident within three days to ensure accountability and address the grievances of the affected community. DESK 8



**COMMISSION:** State SC/ST Commission Chairman Bakki Venkataiah expressed his commitment to resolving the issues faced by marginalized communities and working toward their welfare. During his visit to Mahabubabad, he inaugurated a new road at KTR Colony and personally interacted with residents to understand their grievances. While addressing the gathering, he noted that the colony houses nearly a thousand people from underprivileged backgrounds and directed the concerned officials to immediately initiate the construction of a CC road. He emphasized that improving infrastructure in such areas is a priority for the commission to ensure the holistic development of these communities.PTC/MBBD(BYTE) 9

**HEADLINES**

1. Kamareddy MLA Venkata Ramana Reddy demands a probe into the Government Degree College land controversy.
2. BRS demands strict action against the Kumara Mallanna Jatara stampede and the death of a two-month-old infant.
3. The State BC Commission sought a report on the Kumara Mallanna Jatara incident within three days.
4. Union Finance Minister Nirmala Sitharaman stated that gold and silver imports in India remain at manageable levels and are being closely monitored by the Reserve Bank of India.
5. Bharat Taxi Cooperative empowers drivers by providing ownership to them, says Union HM Amit Shah.

**ORDER**

TENSION -STAMPEDE-JATARA –– SRIDHAR BABU – RGIA-

**BREAK**

NIRMALA – AMIT SHAH - SANGAREDDY - BHADRADRI- KAMAREDDY –– COMMISSION- EMBASSY- OTHER ITEMS IF ANY….